


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 19- జనవరి- 2025







POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package
WITH BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 19- జనవరి- 2025


## నితిన్, వెంకీ కుడుముల, మైత్రి మూవీ మేకర్స్ 'రాబిన్‌హుడ్' మార్చి 28న వరల్డ్‌వైడ్ రిలీజ్



నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందిన 'రాబిన్‌హుడ్' మార్చి 28న థియేటర్లలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ హీస్ట్ కామెడీ బిగ్గెస్ట్ సమ్మర్ ఎట్రాక్షన్‌గా నిలవనుంది. నితిన్ స్పెషల్ ఏజెంట్ లుక్‌లో ఆకట్టుకుంటున్న పోస్టర్‌కి మంచి స్పందన వచ్చింది. జివి ప్రకాష్ సంగీతం అందించిన చిత్రంలో, రెండో సింగిల్ త్వరలో విడుదల కానుంది. సినిమా ప్రమోషన్స్ త్వరలో ప్రారంభమవుతాయని మేకర్స్ వెల్లడించారు.

## "దిల్ రూబా" ఫస్ట్ సింగిల్ 'అగ్గిపుల్లె..' రిలీజ్



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్ జంటగా నటిం చిన "దిల్ రూబా" ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే విడుదలకు సిద్ధమైంది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'అగ్గిపుల్లె' మెలోడియస్ ట్యూన్‌తో ఆకట్టుకుంటోంది. సామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ చిత్రా నికి ఆడియోపై భారీ అంచ నాలు ఉన్నాయి.

## శివుని ఆజ్ఞతోనే 'కన్నప్ప' చిత్రం రూపుదిద్దుకుంటోంది.. విష్ణు మంచు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ఏప్రిల్ 25, 2025న విడుదలకు సిద్ధమైంది. మోహన్ బాబు నిర్మాణంలో, ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ మంచి స్పందన పొందాయి. ప్రముఖులైన ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, శరత్ కుమార్ తదితరులు ఇందులో ముఖ్య పాత్రల్లో నటించారు. శివ భక్తుడు కన్నప్ప గురించి తెలియని విషయాలు, ఆస్తిక-నాస్తిక తత్వా ల కాన్సెప్ట్‌ను ఈ సినిమాలో ప్రదర్శిస్తారు. విదేశీ టెక్నీషియన్లు, అద్భుతమైన విజువల్స్‌తో ఈ చిత్రం గొప్ప విజువల్ ట్రీట్‌గా ఉంటుందని టీమ్ ప్రకటించింది.



## స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహం వద్ద 29వ వర్ధంతి

స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా ఫిలింనగర్‌లో ఆయన విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, మరియు అభిమానులు నివాళులర్పించారు. ప్రముఖులు ఎన్టీఆర్ గారి గొప్ప వ్యక్తిత్వాన్ని, నటనలో ఆయన శ్రేష్ఠతను, మరియు ప్రజల శ్రేయస్సుకోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, మాదాల రవి, నందమూరి రూప, మరియు నందమూరి మోహన్ కృష్ణ తదితరులు ఆయన చేసిన మార్పులను గుర్తు చేసుకుంటూ భారతరత్న అందించాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధిలో ఆయన పాత్రను ప్రముఖులు ప్రశంసించారు.

## సీక్వెల్ 'మ్యాడ్ స్క్వేర్' మార్చి 29న భారీస్థాయిలో విడుదల




'మ్యాడ్ స్క్వేర్' చిత్రాన్ని 2025 మార్చి 29న విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. టీజర్ విడుదల కాకముందే చిత్రంపై అంచనాలు పెరిగిపోయాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా 2023లో విడుదలైన 'మ్యాడ్'కు సీక్వెల్‌గా రూపొందింది, మొదటి భాగం ఘనవిజయం సాధించడంతో ప్రేక్షకులు దీని కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వినోదాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది.



## అందమైన ఫొటోలతో ఆశు రెడ్డి సోషల్ మీడియాలో హల్‌చల్

## అవార్డ్ గెలుపొందిన రైమా సేన్ 'మా కాళి'



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన 'మా కాళి' జైపూర్ అంతర్జాతీయ చలనచి త్రోత్సవంలో బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును గెలుచుకుంది. విజయ్ యెలకంటి దర్శకత్వంలో 1946 బెంగాల్ నరమేధం ఆధారంగా తెరకెక్కిన ఈ పాన్-ఇండియన్ చిత్రం హిందీలో చిత్రీకరించి, 2025లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. రైమా సేన్, అభిషేక్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటించారు.